చదువే జ్ఞానం !　　చెట్టే జీవాధారం !!　　విలువల జీవనమే గమ్యం !!!



# రాయదుర్గం కావాలి
# హరిత స్వర్గం...
# అక్షరధామం...
# నైతిక విలువల నిలయం



రేపటి పౌరుల కోసం...

# మేలుకొలుపు

## లెనిన్ మాట - పాట





**'విద్య' మనిషికి విజ్ఞానాన్ని అందిస్తుంది.**

**'చెట్టు' జగతికి జీవాధారంగా మారుతుంది.**

**'నైతిక విలువల'తో కూడిన జీవనం**

**పదుగురికి ఆదర్శవంతమై నిలుస్తుంది.**

ఈ మూడు అంశాలు మనిషికి, అతని మనుగడకు, జగతి భవితకు మూలాధారం కావాలి. అప్పుడే విజ్ఞానవంతమైన సమాజం, పచ్చదనంతో నిండిన ప్రపంచం, ఆదర్శవంతమైన మానవ సమూహం మన కళ్ళెదుట సాక్షాత్కరించడం సాధ్యం. వీటికోసం ఎవరికివారు తమ పరిధిలో నిరంతరం ప్రయత్నించాల్సిన చారిత్రక అవసరాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. అందులో భాగంగా "ఎడ్యుకేషన్, ఎన్విరాన్‌మెంట్, ఎథికల్ వ్యాల్యూస్ (ఈఈఈ)" పేరుతో ఒక చిన్న ప్రయత్నాన్ని ప్రారంభించాం.

*Awareness programme on*

**Education..**
**Environment..**
**Ethical Values (EEE)**

**అంతరించిన అడవులు, కనుమరుగైపోయిన చెట్లు,**
**బోడి కొండలు, పాతాళానికి పడిపోయిన భూగర్భజలాలు,**
**బీడువారిన భూములు, ఎండిన చెరువులు  వెరసి.. ఎడారి ఛాయలు...**
**ఇదీ మన రాయదుర్గం నియోజకవర్గ ముఖచిత్రం.**

రాయదుర్గం వెనుకబాటుతనానికి శాశ్వత చిరునామా...
దశాబ్దాల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం...
పేదరికం, అమాయకత్వం ఇక్కడి ప్రజల చెరగని, తరగని ఆస్తి...

వాన రాక, పంటలు పండక, బతికే మార్గం తెలియక స్థానిక ప్రజలు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం.

రాయదుర్గం గతిని మార్చడానికి, పరిస్థితుల్లో మార్పు తీసుకురావడానికి మన ప్రతినిధి రాయదుర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ కాలవ శ్రీనివాసులు గారు అనేక శక్తివంతమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా నియోజకవర్గవ్యాప్తంగా ఏడాదికి 5 లక్షల మొక్కలు నాటే కార్యక్రమం ఇప్పటికే విజయవంతంగా సాగుతోంది. రేపటి తరం పౌరుల కోసం "విద్య, పర్యావరణం, నైతిక విలువల" అంశాలపై హైస్కూలు విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు 'ఆది ఫౌండేషన్' ప్రజా గాయకుడు ఎస్.కె. లెనిన్‌బాబు ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నాం.



నేటి విద్యార్థులే భావి భారత ఆశా కిరణాలు. లేత వయసులో చిగురించే అభ్యుదయ భావాలే వారి బంగారు భవిష్యత్తుకు పునాది. ఒక విద్యార్థి ప్రయోజకుడైతే భారత జాతికే ప్రయోజనం. అదే విద్యార్థి ఆలోచనలు విషపూరితమైతే అది దేశానికే ప్రమాదకరం. అప్పుడప్పుడే ఎదుగుతున్న మొక్క ఎటు వంచితే అటువైపు వాలుతుంది. విద్యార్థులు కూడా పసిమొగ్గలతో సమానం. వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఇంట్లో తల్లిదండ్రులు, బడిలో ఉపాధ్యాయులు ప్రముఖ పాత్ర పోషిస్తారు. అలాగే చుట్టూ ఉన్న సమాజ ప్రభావం వారి ప్రవర్తన మీద విపరీతంగా ఉంటుంది. సినిమాలు, టీవీ లాంటి ప్రసార మాధ్యమాల కార్యక్రమాలు యువత నడతపై విపరీత ప్రభావం చూపుతున్న నేపథ్యంలో వారికి సమాజం పట్ల సదవగాహన పెంచి విలువలతో కూడిన జీవితావసరాన్ని బోధించడం అత్యంత అవశ్యం. ఇందుకోసం మన వంతు ప్రయత్నంగా నియోజకవర్గంలోని అన్ని హైస్కూళ్ళలో ప్రజాగాయకుడు 'లెనిన్ మాట-పాట' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. మంచి పాటలతోపాటు విద్య, పర్యావరణం, నైతిక విలువల అవసరాలపై చక్కటి కళారూపాలను లెనిన్ బృందం ప్రదర్శించనుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేయాలని అభ్యర్థిస్తున్నాం.

ఈ దుస్థితి నుంచి మనల్ని మనం రక్షించుకోవడానికి, మెరుగైన భవిష్యత్తును నిర్మించుకోవడానికి సమైక్యంగా నిలిచి, సమష్టిగా కదలాల్సిన సమయం ఆసన్నమైంది.

---

**రండి... చేయి చేయి కలుపుదాం... రాయదుర్గాన్ని హరితస్వర్గంగా,**
**అక్షరధామంగా, నైతిక విలువల నిలయంగా మార్చుకుందాం.**